## క్లుప్తంగా

### కొనుగోలు కేంద్రాల పరిశీలన

ముదిగొండ: మండలంలోని గోకినేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏపీడీ జయశ్రీ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు సకాలంలో కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెంటనే కాంటాలు వేసి మిల్లర్లకు తరలించాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏఓ రాధ, ఏఈఓ మౌనిక, సీసీ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

### గుర్తింపు లేకపోతే విద్యార్థుల్ని చేర్పించొద్దు..

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ గుర్తింపు లేని విద్యా సంస్థల్లో పిల్లలను చేర్పిస్తే జరిగే నష్టానికి సంబంధిత తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని సత్తుపల్లి ఎంఈఓ బి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలకు ప్రభుత్వ గుర్తింపు లేదని స్పష్టం చేశారు. గుర్తింపులేకుండా విద్యార్థుల్ని చేర్చుకోవటం నేరమని సంబంధిత యాజమాన్యాలు హెచ్చరించారు. ఆ సంస్థల పేరిట ప్రచార కరపత్రాలు పంచుతూ అడ్మిషన్లు తీసుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తింపు లేని విద్యా సంస్థలకు తాళం వేస్తామన్నారు.

### కూనంనేని పర్యటనను జయప్రదం చేయండి

కొణిజర్ల: జూన్ 4 కొత్తగూడెంలో జరిగే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 18న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొణిజర్ల మండలంలో నిర్వహించే పర్యటనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్, యర్రా బాబులు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

### 'సాయిస్ఫూర్తి'లో హెటిరో ఎలిజిబిలిటీ పరీక్ష

సత్తుపల్లిరూరల్: ప్రతిభావంతులకు ఉచితంగా ఇంజనీరింగ్ విద్య అందించాలనే లక్ష్యంతో హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, ఎంపీ, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత సంయుక్త ఆధ్వర్యాన కళాశాలలో మంగళవారం ఎలిజిబిలిటీ పరీక్ష నిర్వహించారు. ఈమేరకు 182 మంది హాజరయ్యారని, ఇందులో ప్రతిభ కనబర్చిన వంద మందికి ఇంజనీరింగ్ విద్య ఉచితంగా అందించనున్నట్లు ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, చీఫ్ కౌన్సిలర్ కోటగిరి వెంకటజవహర్ పాటు నల్లంటి వెంకటేశ్వరరావు, వీరం శివ ప్రసాద్ పాల్గొన్నారు.

### సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ముదిగొండ: మండలంలోని చిరుమర్రిలో సీసీ రోడ్డుకు మంగళవారం ఎంపీపీ సామినేని హరిప్రసాద్ శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కానుగు సుజాత, ఎంపీటీసీ కోలేటి అరుణ, సొసైటీ డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

మధిర: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని సీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ప్రభు దయాళ్ అన్నారు. మధిర పట్టణంలోని దళిత కాలనీ తదితర ప్రాంతాల్లో మంగళవారం పర్యటించి సీపీఎస్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.

### 'మోడల్' ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెనుబల్లి: మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ విభాగాల్లో ఇంటర్ ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఎటువంటి దరఖాస్తు ఫీజు లేకుండా మే 16 నుండి 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### సమ్మె విరమించిన గ్రామ దీపికలు

కల్లూరు: మండల పరిధిలోని గ్రామ దీపికలు సమ్మె విరమిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 11 నుంచి సమ్మె చేస్తుండగా మంగళవారం విరమిస్తున్నట్లు ప్రకటించి ఉషోదయ మండల మహిళా సమాఖ్య నందు ఏపీఎం ఎం.వెంకట్రామారావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓల సంఘం కార్యవర్గ అధ్యక్షురాలు మట్టా కృష్ణవేణి, కార్యదర్శి బానోత్ కృష్ణకుమారి, కోశాధికారి రమాదేవి, ఉబ్బన సునీత, భూలక్ష్మి, పుల్లమ్మ, జయలక్ష్మి, నీలవేణి, రజిత, కళావతి, ఉమా విజయలక్ష్మి, మరియమ్మ, దేవమణి, మల్లిక, గద్దల కృష్ణవేణి, సాహీదాబేగం పాల్గొన్నారు.

# 'సేంద్రియం'పైనే దృష్టి..!

**గొర్రెలను పొలంలో కట్టేస్తున్న రైతులు**

- జీవాల ఎరువు కోసం పోటా పోటీ..
- భూసారం పెంచేందుకు చర్యలు
- అధిక దిగుబడులు వస్తాయంటున్న అన్నదాతలు



ముష్టికుంట్లలోని రైతు పొలంలో ఎరువుకోసం ఉంచిన జీవాలు

బోనకల్: పెరిగిన పెట్టుబడులు.. తగ్గుతున్న దిగుబడులు.. భూసార లోపాన్ని అధికమించేందుకు అన్నదాతలు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారిస్తున్నారు. గతంలో పాడిపశువుల ఎరువును పొలాలకు ఎరువుగా ఉపయోగించుకునేవారు. తగ్గిన పశు సంపదతో రైతులు తమ పొలాలకు ఎరువును వేయలేకపోవడంతో భూసారం తగ్గి దిగుబడులు పడిపోతున్నాయి. దీంతో రైతులు పొలాల్లో ఎరువు కోసం జీవాల ఎరువుపై దృష్టి సారించారు. జీవాల ఎరువులకు రైతులు పోటీపడుతున్నారు. కొంతమంది యాదవలకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయడంతో వాటిని పొలాలలో ఎరువుల కోసం ఉపయోగిస్తున్నారు. దీనికితోడు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి పెద్దఎత్తున్న కురుమ, యాదవులు మేత కోసం గొర్రెలను బోనకల్ మండలం తీసుకొచ్చారు. ఉదయం మేపుతూ రాత్రి సమయాల్లో వాటిని ఎరువు కోసం పొలాల్లో ఉంచుతున్నారు. 3,000 జీవాలు ఒక రోజు పొలంలో ఉంచితే ఎకరం పొలానికి ఎరువు సరిపోతుంది. ఇందుకు గాను రైతుకు 1,000–1,500 రూపాయలు ఖర్చవుతుంది. తక్కువ ఖర్చుతో పొలం సారవంతంగా తయారవుతుందని అన్నదాతలు వాటి కోసం ఎగబడుతున్నారు. ఒక్క ఏడాది ఎరువును తొలితే 3 ఏళ్ల వరకు ఎరువు అవసరం ఉండదని రైతులు అంటున్నారు. దీనికి తోడు మందు కట్టల వాడకం తక్కువగా ఉంటుందని, పంట దిగుబడి అధికంగా వస్తుందని రైతులు తెలిపారు.

**సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడి**



సేంద్రియ ఎరువుల వలన అధిక దిగుబడులు వస్తున్నాయి. జీవాల ఎరువు పొలానికి ఎంతో బలాన్ని అందిస్తుంది. ప్రతి ఏటా జీవాల ఎరువు వేయిస్తున్నాను. దుక్కులు దున్నక ముందే జీవాల ఎరువు వేయించి కలయ దున్నడంతో భూసారం పెరుగుతుంది.

– బంధం వెంకటేశ్వర్లు, ముష్టికుంట్ల రైతు

**జీవాల ఎరువుతో భూసారం**



జీవాల ఎరువు వలన భూసారం పెరుగుతుంది. రసాయన ఎరువులను అధికంగా వాడటం వలన దిగుబడి ప్రతీ ఏటా తగ్గుతూ వస్తోంది. ఖర్చు కూడా విపరీతంగా పెరగడంతో వ్యవసాయంలో నష్టాలు వస్తున్నాయి. రెండేళ్లుగా జీవాల ఎరువు వేయిస్తున్నాను. మంచి పంట దిగుబడి వస్తుంది.

– బొడ్డుపల్లి మల్లికార్జున్, రైతు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ముదిగొండ: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాధ



వైరారూరల్: సిరిపురంలో..

ముదిగొండ: రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖాధికారిణి రాధ అన్నారు. మండల పరిధిలోని కమలాపురంలో మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ డైరెక్టర్లు వనం ప్రదీప్త, రాయల శ్రీనివాసరావులతో కలిసి ప్రారంభించారు. ఎంపీటీసీ దేవరపల్లి ఆదినారాయణరెడ్డి, వల్లూరి భద్రారెడ్డి, వాక వెంకటేశ్వరెడ్డి, మట్టా బాబురాం రెడ్డి, పందిరి అంజయ్య, ఇలవల వీరారెడ్డి, సొసైటీ సీఈఓ వెంకటరత్నం, సిబ్బంది మరికంటి సతీష్, జానీమియా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని కనకగిరి సిరిపురం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సర్పంచ్ మట్టూరి సత్యప్రసన్నాంభ ప్రారంభించారు. వైరా ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మచ్చా నర్సింహారావు, ఎంపీటీసీ కృష్ణారావు, డీసీఎంఎస్ సూపర్‌వైజర్ నారపోగు నాగరాజు, బాణాల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కనకరత్నం, ఏఈఓ వెంపటి కీర్తి పాల్గొన్నారు.

### 'కంటి వెలుగు' ప్రారంభం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని తల్లాడ జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అయిలూరి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సభలో ఉపసర్పంచ్ పోతురాజు వెంకటయ్య, ఎంపీటీసీ అన్నెం కళావతి, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, దిరిశాల దాసురావు, డాక్టర్ విజయ్‌చందర్, అయిలూరి లక్ష్మారెడ్డి, శివారెడ్డి, శేషిరెడ్డి, కట్టా దర్గయ్య, దూళ్ల జనార్దన్, శీలం సత్యనారాయణరెడ్డి, చలపతిరెడ్డి, లక్ష్మీ, పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలో పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య ప్రారంభించారు. సర్పంచ్ కాండ్ర పిచ్చయ్య, ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొర్రా ప్రసాద్‌రావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

### భారీ ర్యాలీ, అన్నదానం



ర్యాలీగా వెళ్తున్న నాయకులు

ఏన్కూరు: బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం భారీర్యాలీ, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాములు నాయక్‌తో కలిసి గార్లొడ్డు శ్రీలక్ష్మీ నర్సింహస్వామిని దర్శించుకుని అక్కడి నుండి నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాల తీరుతో వ్యవసాయ సంక్షోభం

కొణిజర్ల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని దీనిని బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు వినియోగించుకుని రైతాంగాన్ని మోసం చేస్తున్నాయని ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అవుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామనరసయ్యనగర్‌లో సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య, జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, అర్జునరావు, అప్పారావు, కోయిడ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### గ్రామాల్లో వసతులు కల్పించాలి

ఏన్కూరు: గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించాలని కోరుతు ఖమ్మం వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్‌కు మండల ఎంపీపీ అరెం వరలక్ష్మీ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యవసాయమే ఆధారంగా ఆదివాసులు బతుకుతున్నారని, పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఓట్లు వేయించుకున్న ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.


## డెంగీపై అప్రమత్తత తప్పనిసరి

డెంగీపై తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య సిబ్బంది సూచించింది. డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.


– సాక్షి నెట్‌వర్క్



మధిర: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



కారేపల్లిలో..



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో అవగాహన ర్యాలీ..

### డిప్లొమా ఫలితాల్లో 'మిస్ట్' విద్యార్థుల ప్రతిభ







అస్లామ్‌పాషా షేక్ షబానా ఉప్పల శృతి

సత్తుపల్లిరూరల్: గతనెలలో జరిగిన డిప్లొమా రెండో సంవత్సరం నాలుగో సెమిస్టర్ పరీక్షల్లో సత్తుపల్లి మండలం కొత్తూరులోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ మేరకు వివరాలను మంగళవారం ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈఈఈ బ్రాంచ్‌లో షేక్ అస్లాంపాషా 9.87, పి.భరత్‌కుమార్ 9.6, ఎస్.శ్రీకార్ 9.6, జి.ఆకాష్ 8.93 ఎస్‌జీపీఏ, ఈసీఈలో షేక్ షబానా, సీహెచ్.రాము 9.73, కె.నందిని 9.6, యు.శృతి 9.47, మైనింగ్ బ్రాంచ్‌లో ఎం.దీక్షిత్ 9.47 ఎస్‌జీపీఏ, సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో డి.ప్రేమ్‌చంద్ 8.67, ముక్తి కౌశిక్ 8.47, పి.సాయిప్రదీప్ 8.33 ఎస్‌జీపీఏల సాధించారని వెల్లడించారు. ఆయా విద్యార్థులను సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ హరికృష్ణ, డీన్లు డాక్టర్ జాకీర్ హుస్సేన్, డాక్టర్ ఎం.వీ.రామచంద్రరావు తదితరులు అభినందించారు.

### డిగ్రీ ఫలితాల్లో నవభారత్..

సత్తుపల్లి: కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో సత్తుపల్లి నవభారత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్ఎస్ రెడ్డి, చైర్మన్ గాదె నర్సింహారెడ్డి తెలిపారు. బీఎస్సీ మ్యాథ్స్ కంప్యూటర్స్ విభాగంలో పానుగంటి ప్రవల్లిక 9.12 గ్రేడ్ పాయింట్లతో, బీఎస్సీ లైఫ్‌సైన్ విభాగంలో షేక్ రబియా టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. బలగాని కనకారావు, షేక్ ఉజ్మా, బత్తిని సింధులు టౌన్ సెకండ్ ర్యాంక్‌లు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

### మిత్రుల చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

కల్లూరు రూరల్: మండలంలోని పేరువంచకు చెందిన యామా నరేంద్ర కృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా తన మిత్రులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఈ మేరకు మంగళవారం నరేంద్ర కృష్ణ నివాసానికి వెళ్లి పరామర్శించి నగదు అందజేశారు. ఇంటర్ మిత్రులు రూ. 52 వేలు, టెన్త్ మిత్రులు రూ.11 వేలు, ఇంటర్‌మిత్రుడు వరంగల్ టాక్స్ ఫోర్స్ సీఐ శ్రీనివాసరావు రూ.5 వేలు అందజేశారు. అంకిరెడ్డి పద్మ, లక్ష్మ, వెంకట్రామిరెడ్డి, భవాని, రామారావు, బలరాం, వీరభద్రం, పద్మ, శ్రీకాంత్, దాసు, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: పట్టణంలోని కప్పలబంధం రోడ్‌లో నివసించే కరీంబీ కుటుంబానికి మంగళవారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు పట్టణానికి చెందిన ఎనుముల రుక్మిణీ ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎనుముల రామూయాదవ్, ఆళ్లకుంట నరసింహారావు, దామాల సురేష్, బాబు, శేఖర్, షముల్లా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం..



చెక్కులు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

ఎర్రుపాలెం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. మండలంలోని ములుగుమాడు, సఖినవీడు, తదితర గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సఖినవీడు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పలు శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. అనారోగ్యం బారినపడ్డ పలువురుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, సర్పంచ్ యరమల విజయభాస్కరరెడ్డి, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మొగిలి అప్పారావు, చెన్నంరాజు పురుషోత్తంరాజు, రైతుసమితి మండల కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, ఎంపీటీసీ సూరానేని రామకోటేశ్వరరావు, సంక్రాంతి కృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు మల్లారపు బాలాజీ, శిరీష, పాల్గొన్నారు.

## పాలనలో ప్రభుత్వాలు విఫలం



సత్తుపల్లి: పార్టీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న సంభాని చంద్రశేఖర్

సత్తుపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో విఫలం చెందాయని, ప్రజలు కాంగ్రెస్‌పార్టీ వైపు చూస్తున్నారని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని 18, 19వ వార్డుల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ జెండాలను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. ఎండీ.మున్వర్ హుస్సేన్ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను సమంగా చూస్తుందని, ప్రస్తుత ప్రభుత్వాలు అవినీతిమయంగా తయారయ్యాయన్నారు. ఈ మేరకు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ, మండలాధ్యక్షులు కొర్రపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, ఎండి మున్వర్ హుస్సేన్, హళావత్ వెంకటేశ్వర్లు, కోడూరు కిరణ్, కాలం కృష్ణ, రాయల కోటేశ్వరరావు, మెచ్చా రామకృష్ణ, ఇరపా శ్రీను, హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని పెగళ్లపాడు గ్రామంలో మంగళవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలతో ప్రచారం చేశారు. సర్పంచ్ సగ్గుర్తి రాజేశ్వరి, నాయకులు లక్ష్మణరావు, కంచర్ల వెంకటనర్సయ్య, నాయకులు పిల్లి బోస్, సగ్గుర్తి వెంకట నారాయణ, రాజేష్, కోటపాటి పూర్ణ, కాకర్లమూడి అనిల్‌కుమార్, బాదినేని వెంకట్రామయ్య, శెట్టిపల్లి రామకోటారెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

### ఏటీడీఓ కార్యాలయం ఏర్పాటుకు వినతి

ఖమ్మంమయూరిసెంటర్: వైరాలో ఏటీడీఓ కార్యాలయం ఏర్పాటు చేసి కార్యకలాపాలు సాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్‌ను బానోత్ విజయబాయి కోరారు. ఖమ్మంలో మంగళవారం అనంతనాయక్‌కు కలిసి వినతిపత్రం అందజేశాక ఆమె మాట్లాడారు. వైరా నియోజకవర్గంలో గిరిజనుల జనాభాను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం, ట్రైబల్ కమిషన్ ఏటీడీఓ కార్యాలయం ఏర్పాటుకు ఎనిమిదేళ్ల క్రితం అనుమతి ఇచ్చినా కార్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. ఇకనైనా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఏన్కూర్ మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గుగులోత్ లక్ష్మీబాయితో పాటు భూక్యా మన్సింగ్, వాంకుడోత్ చందర్, లకావత్ గోపీనాథ్, ఇస్లావత్ రాజేష్, లక్ష్మణ్, కల్యాణ్, గుగులోత్ నాగేశ్వరరావు, రాజారాం, భుక్య వసంత్, బాదావత్ శోభన్, గుగులోత్ బాలాజీ, పవన్, అజ్మీర రాంబాబు, రాందాస్ పాల్గొన్నారు.

### సంతగుడి చైర్మన్‌కు సన్మానం

కారేపల్లి: నూతనంగా కారేపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం (సంతగుడి) చైర్మన్‌గా ఎన్నికైన అడ్డగోడ ఐలయ్యను మిషన్ వాక్ ఇండియన్ హాస్పిటల్ (ఫిజియోథెరపి సెంటర్) హైదరాబాద్ ఎండి.రవికుమార్, వైద్య సిబ్బంది మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, కొరివి ఎంపీపీ బత్తుల వెంకన్న, నాయకులు జూపల్లి రాము పాల్గొన్నారు.

### త్రిరాత్రి మహోత్సవాలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం త్రిరాత్రి మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొంతు మాధవరావు, బొంతు చంద్రశేఖర్, చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల రవి, వల్లభనేని పవన్, నాగళ్ల నాగేశ్వరరావు, ప్రసాద్, నాగళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించండి

సత్తుపల్లిటౌన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మౌలాన డిమాండ్ చేశారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో గేటు ఎదుట మంగళవారం కార్మికులు ఆందోళన నిర్వహించారు. మునుగోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. డిపో కార్యదర్శి రాంబాబు, కృష్ణ, బాలరావు, రంగారావు ఉన్నారు.

### ముగిసిన బీరప్ప జాతర

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతి గ్రామంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులతో బీరప్ప స్వామి జీవిత చరిత్రను వివరించారు. అనంతరం ఊరి ఆడబిడ్డలు హారతినిచ్చారు. కుల బంధువులు రాజు పఠాని, బండారు మల్లయ్య, పగడాల బసవయ్య, బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ ప్రత్యేక కమిటీ సభ్యులు చేత ఆలయంలో లింగమూర్తులను ప్రతిష్ఠించారు.

### రేపు వైద్య శిబిరం

పెనుబల్లి: మండల పరిధిలోని అడవిమల్లేలలో గురువారం ఉచిత మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్యులు అడవిమల్లేల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, మందులు, సూచనలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

### కూరగాయలు వితరణ

సత్తుపల్లి: పట్టణంలోని గుడిపాడుకు చెందిన నిరుపేద కుటుంబాలకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి మంగళవారం కూరగాయలు వితరణ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలను ప్రోత్సహించేందుకే 'సీఎం కప్'



వైరా: విజేతలతో ఎమ్మెల్యే రాములునాయక్



సత్తుపల్లిరూరల్: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ దొడ్డా హైమావతి, సర్పంచ్ టి.సరస్వతి

వైరా: గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే సీఎం కేసీఆర్ సీఎం కప్ పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో విజేతలకు ఆయన మంగళవారం సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ సభ్యురాలు నంబూరి కనకదుర్గ, నాయకులు పసుపులేటి మోహనరావు, మద్దెల రవి, కట్టా కృష్ణార్జునరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల స్థాయి సీఎం కప్ పోటీలను మండలంలోని సదాశివునిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ దొడ్డా హైమావతి, సర్పంచ్ తుంబూరు సరస్వతి ప్రారంభించారు. ఎంపీడీఓ సీహెచ్ సుభాషిణి, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఎంఈఓ బి.రాములు, తుంబూరు దామోదర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, ఎంపీఈఓ కృష్ణయ్య, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, బేతిని వెంకటశ్రీను, వెంకట్రామయ్య, ఎస్సై బి.రాము, నర్సయ్య, ప్రసాద్, పీఈటీలు శ్రీదేవి, ఎస్.శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్‌కె. అబ్బాస్, ఎస్‌కె సైదులు, ఎస్‌కె మౌలాలి, బి.గోపి, క్రీడాకారులు ఉన్నారు.

కొణిజర్ల: సీఎం కప్ మండల స్థాయి క్రీడలు మంగళవారంతో ముగిసాయి. కబడ్డీ పోటీలకు గాను 12 జట్లు పోటీలలో పాల్గొనగా కొణిజర్ల జట్టు విజేతగా నలిచింది, గుబ్బగుర్తి జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఖోఖో లో పెద్దగోపతి ప్రథమ, కొణిజర్ల ద్వితీయ స్థానం సాధించాయి, వాలీబాల్ పోటీలలో కొణిజర్ల విజేతగా నిలవగా, తనికెళ్ల జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. ఎంపీడీఓ రమావత్ రమాదేవి, తహసీల్దార్ దొడ్డారపు సైదులు, ఎంపీఓ పటోళ్ల ప్రభాకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయంలో క్రీడా పోటీలు ముగిశాయి. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రశంసపత్రాలు అందజేసి, వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరెం వరలక్ష్మీ, జెడ్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీడీఓ బయ్యారపు అశోక్, పీఈటీలు శోభన్‌నాయక్, రమేష్ పాల్గొన్నారు.

పెనుబల్లి : వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడలను జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు ప్రారంభించారు. ఎంపీపీ లక్కినేని అలేఖ్య, ఎంపీఓ వాల్మీకి కిషోర్, నాయకులు పాల్గొన్నారు.